RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 418 | 09 గురువారం జూలై 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--




## ‘మీరు ఇవ్వలేదు.. మేమే కొట్లాడి తెచ్చుకున్నాం’..

### కిషన్ రెడ్డిపై భట్టి ఫైర్



తెలంగాణలో తాడిచెర్ల-2 కోల్ బ్లాక్ అంశం రాజకీయంగా వేడెక్కింది. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వేలం లేకుండానే ఈ బొగ్గు గనిని సింగరేణికి కేటాయించిందన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గట్టి కౌంటర్ ఇచ్చారు. ఇది కొత్త కేటాయింపు కాదని, రాష్ట్ర ప్రభుత్వం పోరాడి అనుమతులు తెచ్చుకుందని పేర్కొన్నారు.మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క.. తాడిచెర్ల-2 బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం సంతోషకరమేనని చెప్పారు. అయితే ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వాస్తవాలను దాస్తున్నారని ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.తాడిచెర్ల-2 బొగ్గు గనిని 2013లో అప్పటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని భట్టి తెలిపారు. అలాంటప్పుడు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కొత్తగా కేటాయించింది ఏంటని ప్రశ్నించారు. బ్లాక్ కేటాయించినప్పటికీ మైనింగ్ లీజుకు అవసరమైన అనుమతులు మాత్రం ఇవ్వలేదని చెప్పారు.కొత్త చట్టం ప్రకారం తాడిచెర్ల-2ను సింగరేణికి ఇవ్వబోమని కేంద్రం చెప్పిందన్నారు. అయితే ఆ చట్టం అమల్లోకి రాకముందే ఈ బ్లాక్ సింగరేణికి కేటాయించిన విషయాన్ని తాము ప్రధాని, కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పోరాడటంతో చివరకు అనుమతులు వచ్చాయని చెప్పారు. ఇప్పటికైనా అనుమతులు ఇచ్చినందుకు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణపై నిజంగా బీజేపీకి ప్రేమ ఉంటే సింగరేణి పరిధిలో ఉన్న అన్ని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని భట్టి డిమాండ్ చేశారు. అదే తెలంగాణ ప్రయోజనాలను కాపాడే నిర్ణయమవుతుందని అన్నారు.

### తెలంగాణ విఫలం కాలేదు..

# సఫలమై నిలిచింది

### : ప్రపంచ బ్యాంకు నివేదికపై కేటీఆర్ ఆనందం

- కేసీఆర్ దార్శనికత వల్లే ఈ అద్భుతం సాధ్యమైందని వ్యాఖ్య

- తెలంగాణ ప్రజలు బికారులు కాదన్న కేటీఆర్



‘తెలంగాణ దివాలా తీసింది‘ అంటూ దిక్కుమాలిన ప్రచారాలు చేసేవాళ్లకు గట్టి కౌంటర్ పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ‘ప్రపంచ బ్యాంకు‘ ఇచ్చిన తాజా నివేదికలో... తెలంగాణ ఎగువ మధ్య స్థాయిని దాటిన రాష్ట్రం అంటూ పేర్కొనడంపై కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోనే ఈ ఘనత సాధించిన టాప్-5 అగ్ర రాష్ట్రాల్లో తెలంగాణ నిలవడం మనకందరికీ గర్వకారణమంటూ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్ట్ పెట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై పరోక్షంగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కేసీఆర్ దార్శనిక పాలన వల్లే ఈ అద్భుతం సాధ్యమైందని కేటీఆర్ స్పష్టం చేశారు. పదేళ్ల కిందట వరకు దరిద్రం తాండవించిన ప్రాంతం కాస్తా... నేడు ధనిక రాష్ట్రంగా మారిందని అన్నారు. తెలంగాణ ప్రజలు బికారులు కాదని, సిరిసంపదలతో తులతూగే తెలంగాణ తల్లి బిడ్డలని వ్యాఖ్యానించారు. తమ చెమటను, నైపుణ్యాన్ని, మేధస్సును ధారపోసి తెలంగాణను శిథిలాల నుంచి శిఖరాలకు చేర్చిన ప్రతి పౌరుడికీ ఈ సందర్భంగా సెల్యూట్ చేస్తున్నామని చెప్పారు.“తెలంగాణ వస్తే ఏం పెరిగింది అని అడిగేవారు చూడాలి. ఇక్కడ జాతి సంపద పెరిగింది, జనం ఆదాయం అద్భుతంగా వృద్ధి చెందింది“ అని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అద్వితీయంగా ముందుకు దూసుకెళ్లిందని కేవలం జాతీయ నివేదికలే కాదు, ఇప్పుడు ఏకంగా అంతర్జాతీయ సంస్థలే స్టాంప్ వేసి చెబుతున్నాయన్నారు. రాజకీయ స్వార్థం కోసం ప్రతిదానికీ ‘దివాలా.. దివాలా‘ అంటూ మైకుల ముందు అరిచే వాళ్ల నోళ్లు మూయించడానికి ప్రపంచ బ్యాంకు ఇచ్చిన ఈ తాజా నివేదికే ఒక పవర్ ఫుల్ సమాధానమని పేర్కొన్నారు.

## ఈ రాత్రికి ఇరాన్‌పై మరోసారి దాడి చేస్తాం..

### : ట్రంప్ సంచలన ప్రకటన




అమెరికా మరోసారి ఇరాన్‌పై దాడులకు సిద్ధమవుతోందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. గత రాత్రి భారీ దాడులు నిర్వహించామని తెలిపారు. అవసరమైతే మరోసారి కూడా అదే స్థాయిలో దాడులు చేస్తామని స్పష్టం చేశారు. ఇరాన్ తీరుతెన్నులు మారకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.టర్కీలోని అంకారాలో నాటో సదస్సు సందర్భంగా మీడియాతో మాట్లాడిన ట్రంప్.. ఇరాన్‌పై మరోసారి సైనిక చర్య చేపట్టే అవకాశాన్ని ప్రస్తావించారు. గత రాత్రి తీవ్ర స్థాయిలో దాడులు నిర్వహించామని, అవసరమైతే ఈ రాత్రి కూడా అదే తరహా దాడులు చేస్తామని చెప్పారు. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులు కొనసాగుతుండటమే దీనికి కారణమని ఆరోపించారు. ఇరాన్ అమెరికా సైనిక స్థావరాలపై దాడులు చేసిన తర్వాత కాల్పుల విరమణ కొనసాగబోదని ట్రంప్ వ్యాఖ్యానించారు. తన దృష్టిలో చర్చలు జరపడం వృథా అని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ చర్చలు కొనసాగించేందుకు అమెరికా సిద్ధంగా ఉంటుందని తెలిపారు. అయితే వాటి ఫలితాలపై మాత్రం సందేహం వ్యక్తం చేశారు.తాజా పరిణామాలతో పశ్చిమాసియాలో మరోసారి యుద్ధం ముదిరుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడి చమురు ధరలు ఐదు శాతానికి పైగా పెరిగాయి. స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి.

## ఆ చిరునవ్వు ఎప్పటికీ మరువలేను

### : నిరంజన్ మృతిపై పవన్ కల్యాణ్ భావోద్వేగం



జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వీరాభిమాని, తెలంగాణలోని హనుమకొండకు చెందిన పొనుగంటి నిరంజన్ (17) అరుదైన జన్యుపరమైన వ్యాధితో పోరాడుతూ నిన్న రాత్రి కన్నుమూశాడు. ఈ వార్త తెలియగానే పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. సోషల్ మీడియా వేదికగా నిరంజన్‌ను గుర్తుచేసుకుంటూ తీవ్ర భావోద్వేగాన్ని ఆయన వ్యక్తం చేశారు.“నిరంజన్ ఇక లేడనే వార్త నా హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది. కొద్దిరోజుల క్రితమే హనుమకొండలో వాళ్ల ఇంటికి వెళ్లి కలిసిన క్షణాలు ఇంకా నా కళ్లముందే కదలాడుతున్నాయి. అంతటి భయంకరమైన అనారోగ్యంతో పోరాడుతూ కూడా నన్ను చూడగానే ఆ చిన్నారి ముఖంలో విరిసిన చిరునవ్వు ఎప్పటికీ మరువలేని జ్ఞాపకం. శరీరం వ్యాధితో క్షీణిస్తున్నా... మనసు నిండా కొండంత ధైర్యం, ఆత్మవిశ్వాసం ఉన్నాయి. అంతటి ధైర్యశాలి ఇంత త్వరగా మనల్ని విడిచి వెళ్లిపోవడం జీర్ణించుకోలేకపోతున్నా. ఆ చిన్నారి చూపిన ప్రేమ నా గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది“ అంటూ పవన్ భావోద్వేగానికి గురయ్యారు.గత నెలలోనే నిరంజన్ అనారోగ్యం గురించి తెలుసుకున్న పవన్ కల్యాణ్ స్వయంగా హనుమకొండ వెళ్లి అతడిని పరామర్శించారు. ఆ సమయంలో నిరంజన్‌ను గుండెలకు హత్తుకుని, తిరుమల ప్రసాదం ఇచ్చి, సెల్ఫీ కూడా దిగారు. తనకు ఒక కుక్కపిల్ల కావాలని అడగ్గానే... ఆ రోజే కుక్కపిల్లను పంపించారు. అంతేకాదు, “నేను ‘ఓజీ 2‘ తీస్తే అందులో నువ్వే నా స్పెషల్ గెస్ట్.. ఇద్దరం కలిసి సినిమా చూద్దాం“ అని పవన్ మాట ఇచ్చారు. కానీ, ఈ లోపే చిన్నారి అనంతలోకాలకు వెళ్లిపోవడంతో ఫ్యాన్స్ ఆవేదనకు గురవుతున్నారు. మరోవైపు, బాలీవుడ్ రియల్ హీరో సోనూ సూద్ సైతం నిరంజన్ కుటుంబ సభ్యులకు వీడియో కాల్ చేసి పరామర్శించారు. ఆ కుటుంబానికి తానున్నానంటూ కొండంత ధైర్యాన్ని అందించారు.

## మమతా బెనర్జీ పార్టీకి ఈడీ షాక్

### : రూ.440 కోట్ల నిధులు ఫ్రీజ్



పశ్చిమ బెంగాల్ అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఆ పార్టీకి చెందిన మూడు బ్యాంకు ఖాతాలను ఈడీ అధికారులు స్తంభింపజేశారు. ఈ ఖాతాల్లో సుమారు రూ.440.42 కోట్ల నిధులు ఉన్నట్లు బుధవారం అధికారులు వెల్లడించారు.ఏవియేషన్ రంగానికి చెందిన ‘కేర్‌వెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‘కు సంబంధించి జరుగుతున్న అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలపై ఈడీ సుదీర్ఘ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా ఢిల్లీ-ఎన్‌సీఆర్, కోల్‌కతా పరిసర ప్రాంతాల్లోని ఐదు చోట్ల సోదాలు నిర్వహించిన అనంతరం ఈడీ ఈ నిర్ణయం తీసుకుంది.ఈడీ ప్రాథమిక దర్యాప్తు వివరాలు ప్రకారం, ఏప్రిల్ 2023 నుంచి జూన్ 2026 మధ్య కాలంలో టీఎంసీకి చెందిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతాల నుంచి సుమారు రూ.160 కోట్లను కేర్‌వెల్ ఏవియేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలకు బదిలీ చేశారు. ఆ తర్వాత రూ.82.96 కోట్లను మరో కంపెనీకి మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నిధులతో రూ.112 కోట్ల వ్యయంతో ఒక ఎంబ్రేయర్ లీగసీ 600 విమానం, ఒక అగస్టా 109 ఎస్‌పీ హెలికాప్టర్‌ను కొనుగోలు చేసినట్లు తేలింది. వీటిని తిరిగి అధిక ధరకు టీఎంసీకే లీజుకు ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఈ లావాదేవీల తీరు అత్యంత అనుమానాస్పదంగా ఉందని, అసలు లబ్ధిదారులను గుర్తించకుండా నిధుల మళ్లింపును దాచిపెట్టేందుకే ఈ వ్యూహాన్ని అనుసరించినట్లు అధికారులు భావిస్తున్నారు. హెలికాప్టర్ కొనుగోలుకు విదేశీ నిధులు ఏమైనా వినియోగించారా అనే కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది. ఇటీవల ఎన్నికల్లో ఎదురైన పరాజయాలతో అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న టీఎంసీకి, ఈ తాజా పరిణామం మరింత ఇబ్బందికరంగా మారింది. ఈ నిధుల మూలాలపై ఆ పార్టీకి చెందిన రెబల్ ఎమ్మెల్యేలు గతంలోనే పశ్చిమ బెంగాల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం.

### తెలంగాణలో రైతుల భూములపై

## భారీ కుట్ర జరుగుతోంది

### : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




తెలంగాణలో రైతులు, భూమి యజమానుల ఆస్తులపై భారీ కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆర్థికంగా, భూమి హక్కుల పరంగా దెబ్బతీస్తోందని విమర్శించారు. ఒకవైపు, కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లున్నా కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లు ఆన్ చేయకుండా రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్నారని... మరోవైపు, భూభారతి పోర్టల్ ద్వారా అక్రమ భూమి బదిలీలు జరుపుతున్నారని ఆరోపించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ పోర్టల్‌లో దాదాపు 22 వేల భూ బదిలీలు అక్రమంగా జరిగాయని, రైతులకు తెలియకుండానే వారి భూములు ఇతరులకు మార్చేశారని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. నిషేధిత జాబితా భూములు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములను కూడా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి తమ ఇష్టానికి బదలాయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తెచ్చిన ధరణి పోర్టల్ బాగా పని చేస్తుండగా, కాంగ్రెస్ వచ్చాక భూమాఫియా రాజ్యం మొదలైందని విమర్శించారు. హైదరాబాద్ చుట్టుపక్కల భూకబ్జాలు పెరిగాయని, రైతుల ఆస్తులను కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# ప్రభుత్వ భూముల అక్రమాలపై పోరాటం కొనసాగుతుంది : మంచిరెడ్డి కిషన్ రెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 8:-

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూర్ గ్రామం సర్వే నంబర్ 44లో ఉన్న ప్రభుత్వ భూమిని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. గత 70 ఏళ్లుగా ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న ఈ భూమిని తను ఎమ్మెల్యే హయాంలో ప్రభుత్వ భూమిగా గుర్తిస్తూ బోర్డులు ఏర్పాటు చేసి, ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించామని తెలిపారు. అయితే ప్రస్తుతం అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, కొందరు అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూములను అక్రమంగా నమోదు చేయిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు వారి అనుచరుల పాత్ర ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించడం వెనుక భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించిన ఆయన, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు పెరుగుతున్నాయని ఆరోపించిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ప్రజా ఆస్తుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రజలతో కలిసి చివరి వరకు పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మునగనూరు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నేతలు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూలై 8:-

మంచాల: మంచాల మండలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్సార్ 77వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్మ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో లింగంపల్లి, ఎల్లమ్మతండాలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గుండెమోని జయమ్మ, గుండెమోని మల్లేష్ ముదిరాజ్ తదితరులు హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఫీజు రీయింబర్స్‌మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం, 108, 104 అత్యవసర వైద్య సేవలు వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సహకార సంఘం డైరెక్టర్లు, సర్పంచులు, కాంగ్రెస్ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మునగనూర్ ప్రభుత్వ భూములను పరిశీలించిన బూర నర్సయ్య గౌడ్



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూలై 8:-

రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునుగనూర్ గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై బీజేపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ స్థానిక పార్టీ నాయకులతో కలిసి సుమారు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ భూమి విలువ దాదాపు రూ.200 కోట్లకు పైగా ఉంటుందని పేర్కొంటూ, ప్రభుత్వ ఆస్తులను కాపాడటం అధికారుల బాధ్యత అని అన్నారు.

ఈ స్థలాన్ని ప్రజా అవసరాలకు వినియోగించేలా పార్కులు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రి వంటి మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆక్రమణలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు నాయకత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. భవిష్యత్తులో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఈ భూమిని పూర్తిగా ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించేలా ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర సౌకర్యాల ఏర్పాటు చేస్తామని బూర నర్సయ్య గౌడ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆదిభట్ల సర్కిల్ బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి, నోముల కార్తీక్ గౌడ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నేతలు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూలై 8:-

మంచాల: మంచాల మండలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్సార్ 77వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్మ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో లింగంపల్లి, ఎల్లమ్మతండాలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గుండెమోని జయమ్మ, గుండెమోని మల్లేష్ ముదిరాజ్ తదితరులు హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఫీజు రీయింబర్స్‌మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం, 108, 104 అత్యవసర వైద్య సేవలు వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సహకార సంఘం డైరెక్టర్లు, సర్పంచులు, కాంగ్రెస్ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుర్కయంజాల్‌లో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 8:-

రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ డివిజన్‌లోని చలసాని ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతులు, పేదలు, బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒర్సు శ్రీనివాస్, తొర్రూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోషిక ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామా భీమిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు మహేందర్ రెడ్డి, దర్శన్, బాలశివుడు, ప్రశాంత్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# స్పెషల్ బస్సులు ప్రారంభించిన ధర్మాన్నగూడెం సర్పంచ్ పద్మావతి బాల్రాజ్



హైదరాబాద్ ఎస్టేట్ యాచారం ప్రతినిధి రామాచారి జులై 8

రంగారెడ్డి జిల్లా యాచారం మండలంధర్మన్నగూడ గ్రామ డెవలప్మెంట్ విషయమైమీరా మల్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల కోరిక మేరకుపండుగ పద్మావతి పండుగ బాల్రాజ్ పర్యవేక్షణలో ఇబ్రహీంపట్నం బస్ డిపో ఇంచార్జ్ సదానందం సహకారంతో 7 45 am ధర్మన్నగూడ నుండి ఎల్బీనగర్ వరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ నాగరాజు వార్డు మెంబర్ వెంకటేష్ రవి సత్యనారాయణ స్వాతి సుధాకర్ ప్రేమలత మౌనిక బస్సును ప్రారంభించడం జరిగింది ఇందులో భాగంగా గ్రామ ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేశారు వృద్ధులు, విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు తమ ఊరి బస్సు అయితే విధిగా కూర్చొని వెళ్ల వచ్చునని సర్పంచికి కృతజ్ఞతలు తెలిపారు బస్సు డ్రైవర్ కండక్టర్ కి ఘన స్వాగతం పలికారు పౌరోహితుడు వెంకటరమణ పంతులు వేదమంత్రాలతో ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టారు గ్రామ పెద్దలు మహిళలు యువకులు చిన్నారులు పాల్గొనడం జరిగింది

# కాలేశ్వరంలో లక్షల కోట్లు ఖర్చు

## – చుక్కనీరు ఇవ్వలేని దుస్థితి కేఎల్ఆర్

## కాళేశ్వరం వద్ద కొనసాగుతున్న మట్టి నమూనా పరీక్షలు

## 2020లోనే బ్యారేజీల వద్ద లికేజీలను గుర్తించారు కేఎల్ఆర్



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 08:)

భూగర్భ పరీక్షలు చేయకుండానే కాళేశ్వరం ప్రాజెక్టు పనులు చేపట్టారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కేఎల్ఆర్ ఇండస్ట్రీస్ తరపున మట్టి నమూనా పరీక్షలు మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారెజీల డ్రిల్లింగ్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. పిల్లర్లు కుంగటానికి ప్రధాన కారణం మట్టి నమూనా పరీక్షలు చేయకుండా నిర్మాణాలు చేపట్టడమేనని అన్నారు. 2020లోనే 2 లీకేజీలు గుర్తించినట్లు అధికారులు తెలిపారని కె ఎల్ ఆర్ చెప్పారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాలను ప్రజలకు వివరించారని లక్ష్మారెడ్డి తెలిపారు. లక్షల కోట్లు వృధా అయినా చుక్కనీరు అన్నదాతలకు ఇవ్వలేని పరిస్థితి దాపురించిందని కిచ్చెన్న ఆవేదన వ్యక్తం చేశారు. బ్యారేజీ వద్ద 15 30 మీటర్ల లోతుగా మట్టి నమూనా పరీక్షలు చేయాల్సి ఉన్నా... నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకుండా బ్యారెజీలను నిర్మించిందని కిచ్చెన్న తెలిపారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారెజీల విషయంలో శాస్త్రీయ నివేదిక, జియో టెక్నికల్, ఎన్డిఎస్ఏ నిబంధనలు పాటేంచకపోవటం వల్లే బ్యారెజీలు దెబ్బతిన్నాయని తెలిపారు. గత పాలకులు సరైన ప్రమాణాలు పాటించకపోవటం వల్ల నేటి ప్రభుత్వం అదనపు భారం పడుతుందని.. కే ఎల్ ఆర్ అన్నారు.

# ఫ్యూచర్ సిటీ రహదారికి మేడిపల్లి రైతుల గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 8:-

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లి గ్రామంలో ఫ్యూచర్ సిటీ అనుసంధాన రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. ఈ మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో భూసేకరణ విధానం, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందజేయనున్న పరిహారం, రైతులకు కల్పించే ప్రయోజనాలపై అధికారులు సమగ్ర వివరణ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులతో జరిగిన చర్చలు సానుకూలంగా ముగియగా, ప్రభుత్వం ప్రకటించిన పరిహారంపై వారు అంగీకారం వ్యక్తం చేశారు. తమ భూముల సేకరణకు సంబంధించి సమ్మతి పత్రాలను అదనపు కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ, భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా, పరస్పర అవగాహనతో వేగవంతంగా పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తూ సమ్మతి తెలిపిన మేడిపల్లి గ్రామస్తులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ, భూసేకరణ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాగన్‌పల్లిలో విద్యుత్ షాక్ బలి.. వ్యక్తి దుర్మరణం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 8:-

ఇబ్రహీంపట్నం మండలం నాగన్‌పల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం, వడ్డెర రంగయ్య (48) తన కుటుంబంతో కలిసి గుడిసెలో నివాసముంటున్నాడు. ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా విద్యుత్ తీగలు తెగి వర్షపు నీటిలో పడిపోయాయి. ప్రమాదాన్ని గుర్తించని రంగయ్య గుడిసె నుంచి బయటకు రావడంతో నీటిలో ఉన్న విద్యుత్ తీగను తాకి తీవ్రంగా షాక్‌కు గురయ్యాడు. వెంటనే స్థానికులు అతడిని ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఘటనపై ఇబ్రహీంపట్నం పోలీసులు వివరాలు సేకరిస్తుండగా, పూర్తి సమాచారం కొరకు దర్యాప్తు చేస్తున్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
09 గురువారం జూలై 2026

## దేవస్థానం పాలక మండలి సభ్యురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌కు ఘన సన్మానం



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్ న్యూస్ జులై :8 బుధవారం
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలక మండలి సభ్యురాలిగా ఇటీవల నియమితులైన పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ను ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. దేవస్థానం అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో ఆమె విశేష కృషి చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సన్మాన కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కురుమ యువ చైతన్య కమిటీ ఇంచార్జ్ కేమిడి ఉపేందర్ కురుమ పాల్గొని, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ సత్కరించారు.

## దేవాదుల నుంచి గ్రామీణాభివృద్ధి వరకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి సేవలు చిరస్మరణీయం

### ఎలుకుర్తి గ్రామంలో ఘనంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు..


### కోట్లాది నిధులతో గ్రామాల అభివృద్ధికి కొత్త దిశ





హనుమకొండ, జూలై 8:
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ఎలుకుర్తి గ్రామంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నరిశెట్టి సుధాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరిశెట్టి సుధాకర్ మాట్లాడుతూ, కోట్లాది రూపాయల అభివృద్ధి నిధులను తీసుకువచ్చి గ్రామాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతున్న నాయకుడు కడియం శ్రీహరి అని కొనియాడారు. ప్రజా సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగుతున్నారని, ఇలాంటి ప్రజానాయకుడి నాయకత్వం తమకు స్ఫూర్తినిస్తోందన్నారు. ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఎలుకుర్తి గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు, కల్లు గీత కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల సదానందం గౌడ్ మాట్లాడుతూ, 1994 నుంచి కడియం శ్రీహరి నాయకత్వాన్ని సమీపంగా గమనిస్తూ ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నానని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు నుంచి గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన వరకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చొరవతో ఎలకుర్తికి రూ.4 కోట్లకు పైగా నిధులు మంజూరై రహదారులు, ఇందిరమ్మ ఇండ్లు, వీఓ భవనాలు తదితర అభివృద్ధి పనులు చేపట్టడంతో గ్రామం అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు.
కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొలిపాక రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మినుముల సురేష్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ గా కుమ్మరి నరేష్ నియామకం





హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 8
రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం బాచుపల్లి గ్రామం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉప సర్పంచ్ కుమ్మరి నరేష్ నియమితులైనారు అధ్యక్షులు బొట్ల కార్తీక్, మట్ట శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సహాయ సాంఘిక సంక్షేమ అధికారి పోస్టులకు పదోన్నతులు కల్పించాలి

### మంత్రికి టీఎన్‌జీఓస్ నేతల వినతి



హైదరాబాద్, జూలై 08: ఎస్సీ అభివృద్ధి శాఖలో వసతి గృహ సంక్షేమ అధికారులు గ్రేడ్I నుండి సహాయ సాంఘిక సంక్షేమ అధికారి పోస్టులకు పదోన్నతులు కల్పించాలని మంత్రికి వినతిబుధవారం ఎస్సీ అభివృద్ధి శాఖలో వసతి గృహ సంక్షేమ అధికారులు గ్రేడ్I నుండి సహాయ సాంఘిక సంక్షేమ అధికారి (ASWO) పోస్టులకు తక్షణమే పదోన్నతులు కల్పించాలని కోరుతూ తెలంగాణ జేఏసీ ఛైర్మన్, టీఎన్‌జీఓస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ గారి నాయకత్వంలో ప్రతినిధి బృందం గౌరవ ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ ప్రతినిధి బృందంలో TNGOS సహాధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ గారు, ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి గారు, గోవర్ధన్ రెడ్డి గారు, శైలజ గారు, టీఎన్‌జీఓస్ సిటీ యూనియన్ అధ్యక్షులు శ్రీకాంత్ గారు, తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారులు ఫోరమ్ అధ్యక్షులు భాస్కర్ గారు, అలాగే వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి శ్రీ అల్లూరి లక్ష్మణ్ గారు సానుకూలంగా స్పందిస్తూ, తెలంగాణ రాష్ట్ర సబ్‌ఆర్డినేట్ సర్వీస్ రూల్స్‌లోని రూల్ 16(హ్) ప్రకారం అర్హులైన వసతి గృహ సంక్షేమ అధికారులు గ్రేడ్I వారికి అతి త్వరలో పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రవి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కృష్ణ, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నాగరాజు తదితర జిల్లా నాయకులు కూడా పాల్గొన్నారు.
మంత్రివర్యులు ఇచ్చిన సానుకూల హామీతో ఎస్సీ అభివృద్ధి శాఖలో ఎన్నో సంవత్సరాలుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న వసతి గృహ సంక్షేమ అధికారుల్లో కొత్త ఆశలు చిగురించాయని నాయకులు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ




హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి )
మద్దిరాల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశాలనుసారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ తబిత మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పచ్చిపాల వెంకన్న యాదవ్ మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు వల్లపు రమేష్ మరియు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాయకుడై నడిచాడు = దేవుడై గుండెల్లో నిలిచాడు

### పెద్దపులి నాగారం గ్రామంలో వైయస్సార్ జయంతి వేడుకలు



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణచారి జులై 08:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...నాయకుడై ముందుకు నడిచి రాష్ట్ర ప్రగతిని గెలిచి దేవుడై జనం గుండెల్లో నిలిచిపోయిన మహోన్నత నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది..మరియు మాజీ సర్పంచ్ కావలి దశరథ కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ మాజీ అధ్యక్షులు, నందు పల్లి ఉపసర్పంచ్ ఎజాస్ ఖాన్, మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి సిద్ధులు గౌడ్, గాజులపల్లి నరసింహ, ఎండి అన్వర్ ఖాన్, చిక్కిరి శ్రీకాంత్, మల్లేష్, అబ్బాస్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని ఘన నివాళి అర్పించడం జరిగింది..... వైయస్సార్ జయంతిని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఘనత వైయస్సార్ కు దక్కుతుందన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాగునీటికి భోజనానికి కూడా ఇబ్బందులు పడుతున్న సమయంలో పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలు తెలుసుకొని వారి స్థితిగతులను అవగాహన చేసుకుని ముందుకు నడిచారని ఆ నమ్మకమే కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకు వచ్చిందని నాయకులు తెలియజేశారు అధికారం వచ్చాక మొదటి సంతకం ఉచిత విద్యుత్ పైన చేయడమే కాకుండా రైతుల రుణాలు తీర్చి వ్యవసాయని కి అన్ని విధాల అండగా నిలబడ్డారు. ప్రజలకు సరైన వైద్యం అందాలనే లక్ష్యంతో ఆరోగ్యశ్రీ ఏర్పాటు చేసిన నిరుపేదలకు సంతతి కల నెరవేర్చేలా ఇందిరమ్మ ఇండ్లు అందించిన వైయస్సార్ ఘనత అని ప్రశంసించారు వైయస్సార్ పాలన రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని అందుకే ఆయన నేటికీ ప్రజల గుండెల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నారని అలాంటి నాయకుడికి నివాళులు అర్పించడం ప్రతి ఒక్కరి అదృష్టమని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు.

## ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలు



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి)
మండల కేంద్రంలో మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎస్ ఎ రజాక్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ కన్నెపల్లి పంప్ హౌస్ నుండి మోటర్లు రన్ చేసి గోదావరి నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయడం జరిగినది

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు





ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలిచే నాయకుడు, గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు,
ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన మాజీ జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ గారి కుమారుడిని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అలాగే, నారాయణఖేడ్ మున్సిపాలిటీకి చెందిన బాబు నాయక్ గారు ఆసుపత్రి నుంచి కోలుకుని ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకుని, వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్, నాయకులు లక్ష్మారెడ్డి, మల్గొండ, అబ్బు పటేల్, అశోక్ రెడ్డి, శంకర్ నాయక్, సర్దార్ నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.10 నాణేలతో బైకు కొనుగోలు చేసిన రఘుపతి



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి తిరిగి అశోక్
నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని రూ 10. నాణేలను చులకన చేయవద్దని మరోసారి నిరూపించాడు చిట్యాల మండలానికి చెందిన కొండ రఘుపతి చాలా కాలంగా ఆయన రూ.10 నాణేలను ఒక్కొక్కటిగా పొదుపు చేసి ఆయన ఈరోజు ఆ పొదుపుతో రూ1.10 లక్షల విలువైన తన బైకును కొనుగోలు చేశాడు నాణేలతో నిండిన సంచులను షోరూంకు తీసుకువెళ్లగా సిబ్బంది షాక్ గురై గంటలపాటు వాటిని లెక్కించి మొత్తం సరైనదని నిర్ధారించి రఘుపతి కి కొత్త బైక్ అందించారు చిల్లర పొదుపుతూ కలను నిజం చేసుకున్న రఘుపతికి పలువురు అభినందిస్తున్నారు

# మహేశ్వరం పట్టణ కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కాకి ఈశ్వర్ ముదిరాజ్

## తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్

( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 08:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైయస్ రాజశేఖరరెడ్డి 77 వ జయంతి ఉత్సవాల సందర్భంగా విగ్రహం పునర్ ప్రతిష్ట కార్యక్రమము తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్

ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి

విచ్చేశారు. ఈ కార్యక్రమంలో దేపా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమ గుండెల్లో నిలుపుకున్నారని ఎన్నటికీ ఆయన చేసిన సేవలు మరువలేరని ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఈరోజుకి కొనసాగిస్తున్నామని ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని ఇంకా ముందు ముందుకు ఆయన ఆశయాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో

కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల నాయకులు కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు . మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, మహేశ్వరం మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, కోళ్ల పడకల్ గ్రామ సర్పంచ్ చెపంగి ప్రవీణ్, తుప్పర కుర్దు గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు, గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, నందుపల్లి గ్రామ సర్పంచ్ దేశపాక నరసింహ, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ జావిద్, ఉప్పుగడ్డ గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్, తుమ్మలూరు గ్రామ ఉపసర్పంచ్ సంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఈశ్వర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల మాజీ అధ్యక్షులు కావలి దశరథ, మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్, పరిగి రాఘవేందర్ రెడ్డి,కార్మిక విభాగం మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు నడి కూడా శివ, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి, శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పోతర్ల తిరుపతయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, మహేశ్వరం గ్రామ 7వ వార్డు సభ్యులు ఒత్తుల శాలిని సన్నీ కుమార్, మహేశ్వరం మండలం సీనియర్ నాయకులు సుధాకర్, కాకి యాదగిరి ముదిరాజ్ ,గద గూటి జంగయ్య ముదిరాజ్, ఇంద్రకంటి నరసింహ గౌడ్, ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్, సోషల్ మీడియా మాజీ కోఆర్డినేటర్ ఏపూరి నరసింహ, మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్, సేవాదళ్ మండల అధ్యక్షులు శెట్టి అశోక్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడా రాకేష్ ముదిరాజ్, మహేశ్వరం పట్టణ యూత్ కాంగ్రెస్




అధ్యక్షులు స్వర్ణగంటి ఆకాష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కాకి శివరామకృష్ణ ముదిరాజ్, మహేశ్వరం గ్రామ 2 వ వార్డు ఇంచార్జ్ గదగుటి మహేందర్ ముదిరాజ్,10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్,13 వ వార్డు ఇంచార్జ్ అనిల్ నాయక్, 14 వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# తొమ్మిది మంది స్త్రీలు... ఒక ఏనుగు...!

## వెయ్యేళ్ల నాటి శిల్పం వెల్లడించిన జీవితాన్ని మార్చే రహస్యం!

తొమ్మిది మంది స్త్రీలు... ఒక ఏనుగు...! వెయ్యేళ్ల నాటి శిల్పం వెల్లడించిన జీవితాన్ని మార్చే రహస్యం!

ఆలయంలోకి అడుగుపెట్టే ప్రతి ఒక్కరూ దేవుడిని దర్శించుకుంటారు. కానీ, అక్కడి రాళ్లలో దాగి ఉన్న జీవిత పాఠాలను చూసేవారు కొందరే.

ఒక శిల్పం...

అది కేవలం రాతితో చెక్కిన కళాఖండం మాత్రమే కాదు. అది తరతరాలకు అందించబడిన ఒక నిశ్శబ్ద గురువు.

అటువంటి అద్భుతమైన గురువులలో ఒకటే 'నవనారీకుంజరం'. తిరువణ్ణామలై జిల్లాలోని దేవికాపురం. సాయంత్రం వేళ.

పడమర దిశలో సూర్యుడు అస్తమిస్తున్నాడు. ఆలయ గోపురంపై పడుతున్న బంగారు వర్ణపు కిరణాలు ఆ పురాతన ఆలయానికి దైవిక సౌందర్యాన్ని తెచ్చిపెట్టాయి.

ఆ సమయంలో, అరవింద్ అనే యువకుడు.
కనకగిరీశ్వరాలయంలోకి అడుగుపెట్టాడు.

జీవితంలో వరుస వైఫల్యాలు...
ఉద్యోగం పోవడం...
దూరమవుతున్న స్నేహితులు...
కుటుంబ సమస్యలు...
భవిష్యత్తు పట్ల భయం...

ఇవన్నీ అతని మనసును భారంగా మార్చాయి. ఆలయానికి వచ్చినప్పటికీ, అతని మనసులో ప్రశాంతత లేదు.

"నా జీవితంలోనే ఎందుకిన్ని సమస్యలు?" అన్న ప్రశ్న అతనిలో మెదులుతూనే ఉంది.

అతను నెమ్మదిగా బయటి ప్రాకారంలో నడిచాడు. అప్పుడు, ఒక మూలన నిలబడి ఉన్న వృద్ధ శివాచార్యుల చూపు అతని వైపు మళ్లింది.

"నాయనా... నువ్వు ఏదో సమస్యతో బాధపడుతున్నట్లున్నావే?" అని ఆయన సున్నితంగా అడిగారు.

అరవింద్ చిన్నగా నవ్వడానికి ప్రయత్నించాడు.
"అవును అయ్యా... జీవితం కొంచెం కష్టంగా ఉంది."

ఆ పెద్దాయన నవ్వారు.
"అయితే, నేను నీకు ఒక శిల్పాన్ని చూపించాలి. రా..." అని చెబుతూ, ఆయన అతన్ని ఆలయంలోని ఒక భాగానికి తీసుకువెళ్లారు.

కొద్ది సేపటికే, వారు ఒక విచిత్రమైన శిల్పం ముందు నిలబడ్డారు. దాన్ని చూసి అరవింద్ ఆశ్చర్యపోయాడు.

"ఆహా! ఎంత అందమైన ఏనుగు!"
అతను సహజంగానే అన్నాడు.

ఆ పెద్దాయన నవ్వారు.
"బాగా గమనించు నాయనా... అక్కడ నిజంగా ఏనుగు ఉందా?"

అరవింద్ మళ్లీ శ్రద్ధగా చూశాడు. మొదట్లో అతనికి ఏమీ అర్థం కాలేదు.
అతను ఇంకాస్త దగ్గరగా వెళ్లి మళ్లీ చూశాడు. అకస్మాత్తుగా అతని కళ్లు విచ్చుకున్నాయి.

"అయ్యా...! ఇది ఏనుగు కాదు!"

"అవును..."
"ఇది తొమ్మిది మంది స్త్రీలు!"

"సరిగ్గా చెప్పావు." ఆ క్షణంలో, అతనిలో ఒక అద్భుత భావన కలిగింది.

తొమ్మిది మంది స్త్రీలు.
ప్రతి ముఖం ఒక భిన్నమైన భావోద్వేగాన్ని వ్యక్తం చేస్తోంది.
కానీ దూరం నుండి చూస్తే, వారంతా కలిసి ఒక భారీ ఏనుగు ఆకారంలో కనిపిస్తున్నారు.
"దీనిని 'నవనారికుంజరం' అంటారు," అని శివాచారియార్ చెప్పారు.

""నవ' అంటే తొమ్మిది.
'నారి' అంటే స్త్రీ.
'కుంజరం' అంటే ఏనుగు."

అరవింద్ ఆసక్తిగా విన్నాడు.

"ఈ తొమ్మిది మంది స్త్రీలు సాధారణ స్త్రీలు కాదు నాయనా...
వీరు నవరసాలకు ప్రతీకలు."

"నవరసాలా?"

"అవును." ఆ పెద్దాయన ఒక్కో ముఖాన్ని చూపిస్తూ ఇలా అన్నారు.

"ఇక్కడ నవ్వు ఉంది...
ఇక్కడ ఏడుపు ఉంది...
అవహేళన...
ఆశ్చర్యం...
భయం...
గర్వం...
కోపం...
ఆనందం...
శాంతి..."

ప్రతి ముఖం సజీవంగా ఉండి మాట్లాడుతున్నట్లు అనిపించింది.
ఒకరు నవ్వుతున్నారు.
ఒకరు ఏడుస్తున్నారు.
ఒకరు భయపడుతున్నారు.
ఒకరు కోపంగా ఉన్నారు.
ఒకరు గర్వంతో నిలబడి ఉన్నారు. మరొకరు సాక్షాత్తు శాంతి స్వరూపిణిలా కనిపిస్తున్నారు. అరవింద్ పులకించిపోయాడు.

"కానీ అయ్యా... వీరందరినీ కలిపి ఏనుగు ఆకారంలో ఎందుకు రూపొందించారు?"

అని అతను అడిగాడు. ఆ పెద్దాయన కళ్ళలో ఒక మెరుపు కనిపించింది.

"అదే ఈ శిల్పం యొక్క రహస్యం."




ఆయన కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా నిలబడ్డారు. ఆ తర్వాత మెల్లగా మాట్లాడటం మొదలుపెట్టారు.

"మానవ జీవితం పూర్తిగా ఈ తొమ్మిది భావోద్వేగాలతోనే నిండి ఉంటుంది నాయనా."

"ఒక రోజు ఆనందం వస్తుంది.
మరుసటి రోజు దుఃఖం వస్తుంది. కొన్నిసార్లు భయం కలుగుతుంది. కొన్నిసార్లు కోపం వస్తుంది. కొన్నిసార్లు విజయం లభిస్తుంది. కొన్నిసార్లు వైఫల్యం ఎదురవుతుంది. కానీ ఇవన్నీ కలిసే ఒక సంపూర్ణ జీవితాన్ని సృష్టిస్తాయి."

అరవింద్ శ్రద్ధగా వింటున్నాడు.

"ఈ తొమ్మిది భావాలు విడివిడిగా ఉంటే, అవి కేవలం మానవ ముఖాలు మాత్రమే. కానీ అవి ఏకమైనప్పుడు, అవి ఏనుగుగా మారతాయి. అంటే, అవి శక్తిగా మారతాయి."

ఆ మాటలు అరవింద్ హృదయాన్ని బలంగా తాకాయి. అతను తన సొంత జీవితం గురించి ఆలోచించాడు.
వైఫల్యాల వల్ల ఏడ్చిన రోజులు...చిన్న చిన్న విజయాలకు సంతోషించిన క్షణాలు...అవమానకరమైన సందర్భాలు...కోపంలో తీసుకున్న తప్పుడు నిర్ణయాలు...భయంతో నిద్రలేని రాత్రులు...

అన్నీ అతనికి గుర్తుకొచ్చాయి. అప్పటివరకు, అతను వాటిని కేవలం శాపాలుగానే భావించాడు. కానీ ఇప్పుడు, మొదటిసారిగా, అతను వాటిని ఒక భిన్నమైన కోణంలో చూడటం ప్రారంభించాడు.

"అయితే, అయ్యా, జీవితంలో ఎదురయ్యే బాధలు కూడా అవసరమేనా?" అని అతను మెల్లగా అడిగాడు.

ఆ పెద్దాయన చిరునవ్వు నవ్వారు. "ఏనుగు కేవలం ఒకే కాలుతో నడవగలదా?"

నేటికీ, తమిళనాడులోని అనేక ఆలయాలలో ఈ 'నవనారికుంజర' శిల్పం నిశ్శబ్దంగా నిలిచి ఉంది.

దేవికాపురం శ్రీ కనకగిరీశ్వరాలయం...

ఆళ్వార్ తిరునగరి ఆదినాథ స్వామి ఆలయం...

తిరుక్కురుంగుడి పెరుమాళ్ ఆలయం... రాతిలో చెక్కబడిన ఈ అద్భుతమైన కావ్యం ఎన్నో విషయాలను తెలియజేస్తుంది. కానీ, దానిని గ్రహించే శక్తి కొందరికి మాత్రమే ఉంటుంది. మన జీవితాల్లో కూడా నవరసాలన్నీ వస్తుంటాయి.

కొన్ని రోజులు మనల్ని ఉన్నత స్థితికి తీసుకువెళతాయి. కొన్ని రోజులు మనల్ని పరీక్షిస్తాయి. కొన్ని అనుభవాలు మనల్ని ఏడిపిస్తాయి.

కొన్ని అనుభవాలు మనల్ని నవ్విస్తాయి. కానీ ఏదీ శాశ్వతం కాదు. అన్నీ గడిచిపోతాయి.

అన్నీ మనల్ని మరింత దృఢమైన మనుషులుగా మారుస్తాయి. అందుకే మన పూర్వీకులు ఏనుగు రూపంలో ఈ శిల్పాన్ని రూపొందించారు.

జీవితంలోని ప్రతి భావననూ స్వీకరించండి. వాటిని ఏకం చేసి శక్తిగా మార్చుకోండి.

ఏనుగులా దృఢంగా నిలబడండి.

'నవనారికుంజర' బోధించే శాశ్వత జీవన తత్వం అదే.

జీవన పాఠం:
జీవితంలో ఎదురయ్యే ఆనందం, బాధ, భయం, కోపం, విజయం మరియు అపజయం అనేవి మనల్ని విచ్ఛిన్నం చేయడానికి రావు; అవి మనల్ని దృఢంగా తీర్చిదిద్దడానికి వస్తాయి. ప్రతి అనుభవాన్ని స్వీకరించి ముందుకు సాగేవాడే నిజమైన విజేత.

దుర్గం వివేక్ ప్రేమ్ రత్నం
సబ్ ఎడిటర్.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# జాతీయ లోక్ అదాలత్ పై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సమీక్షా

## ; సైబర్ నేరాల బాధితులకు హోల్డ్ మనీ వాపస్ చేయుటకు ప్రత్యేక ప్రాధాన్యత.

అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈనెల 11వ తేదీన జరగనున్న "జాతీయ లోక్ అదాలత్" లో ఇరు పార్టీలు వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే విధంగా ఉన్నతాధికారులతో మరియు స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు మరియు ఆర్థిక సైబర్ నేరాల కేసుల పురోగతిని ఆయన పరిశీలించారు. సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గత లోక్ అదాలత్ ఫలితాల కంటే ఈసారి మెరుగైన ప్రదర్శన కనబరచాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కేసుల పరిష్కారాల సంఖ్యను కనీసం 10 శాతం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని స్టేషన్ల అధికారులు తమ పరిధిలోని అర్హత కలిగిన కేసులను గుర్తించి, ఇరు పక్షాల వారికి తగిన కౌన్సిలింగ్ నిర్వహించి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మరియు న్యాయ అధికారుల సమన్వయంతో కేసుల త్వరితగతిన పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

సైబర్ మోసాలకు గురై జిల్లాలోని బాధితులు నష్టపోయిన సొమ్మును పోలీస్ శాఖ వెంటనే స్పందించి వివిధ బ్యాంకు ఖాతాలలో ఫ్రీజ్/హోల్డ్ చేయించడం జరిగింది. సదరు హోల్డ్ చేయబడిన సొమ్మును చట్టపరమైన ప్రక్రియ ద్వారా బాధితులకు త్వరితగతిన తిరిగి అప్పగించేలా చర్యలు చేపట్టాలని, సైబర్ క్రైమ్ విభాగంతో సమన్వయపరచుకొని సంబంధిత ఎస్.హెచ్.ఓ లు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు మరియు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్లు ప్రతిరోజూ తమ పరిధిలోని కేసుల పురోగతిని పర్యవేక్షించాలన్నారు.

ప్రజలు మరియు సుదీర్ఘకాలంగా కోర్టు కేసులతో



ఇబ్బంది పడుతున్న ఇరు పక్షాల వారు ఈ లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా, కోర్టు ఖర్చులు లేకుండా తమ వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని జిల్లా పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేయడమైనది.

# విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ..

## విద్యకు చేయూతగా చొక్కాకుల వెంకట్రావు సేవలు



సబ్బవరం మండలం రావలమ్మపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ అధినేత, బీజేపీ సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకట్రావు ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన సోదరుడు, ఎంపీటీసీ చొక్కాకుల గోవింద తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యలో ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో మొదటి విడతగా నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే చొక్కాకుల వెంకట్రావు విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించేందుకు ముందుకు రావడం పట్ల పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని వారు అభిప్రాయపడ్డారు.

# ఎస్ఎస్‌సీ మార్కుల మెమోల్లో సవరణలకు ప్రత్యేక అవకాశం

## డి ఈ ఓ గిడ్డి అప్పారావు నాయుడు



అనకాపల్లి జిల్లాలోని పదో తరగతి (ఎస్ఎస్‌సీ) మార్కుల మెమోల్లో విద్యార్థుల పేరు, తల్లిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీ తదితర వివరాల్లో సవరణలు చేయించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక అవకాశం కల్పించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) గిడ్డి అప్పారావు నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు హెచ్ఎం లాగిన్ ద్వారా విద్యార్థుల వివరాల్లో సవరణలు చేసుకునేందుకు జూలై 8 నుంచి జూలై 10, 2026 వరకు అవకాశం ఉందనితెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల నుంచి అవసరమైన ధ్రువపత్రాలు సేకరించి, నిర్ణీత గడువులోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. జూలై 10 తర్వాత ఎలాంటి సవరణలకు అవకాశం ఉండదని స్పష్టం చేసిన డీఈఓ, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రతి విద్యార్థికి సవరణలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి పిలుపునిచ్చారు.

# పైడివాడ అగ్రహారం పాల సొసైటీ నూతన అధ్యక్షులుగా అక్కిరెడ్డి అచ్చిబాబు





సబ్బవరం మండలంలోని పైడివాడ అగ్రహారం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం (పాల సొసైటీ) నూతన అధ్యక్షుడిగా అక్కిరెడ్డి అచ్చిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు అక్కిరెడ్డి అచ్చిబాబును పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు సోదరుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు పంచకర్ల వెంకటేశ్వర్లు అక్కిరెడ్డి అచ్చిబాబుకు సాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పాల సొసైటీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ పాడి రైతుల సంక్షేమానికి కృషి చెయ్యాలని, రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ సంఘం అభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల సొసైటీ నూతన అధ్యక్షుడు అక్కిరెడ్డి అచ్చిబాబును స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, పాడి రైతులు తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.

# ఓటర్ల జాబితా వేగవంతం చేయాలి ...

## అనకాపల్లి పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు





రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ఈనెల 14వ తేదీ సాయంత్రం 7 గంటలతో పూర్తికావస్తున్న సందర్భంగా మంగళవారం అనకాపల్లి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు, ఇంచార్జులు, మండల పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జీలు, గ్రామ శాఖ అధ్యక్షులు కూడా ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో కార్యకర్తలు అందరూ సార్ కార్యక్రమంలో పాల్గొనాలని, ఏ ఒక్క ఓటు అనవసరంగా పోకుండా చూడాలని కోరారు. అదేవిధంగా ఎన్డీఏ కూటమి రెండు ఏళ్ల పాలనలో చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందని కోరారు. పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు మాట్లాడుతూ 2002 ఓటర్ జాబితా ప్రకారం నేడు సర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఇంటింటికి బిఎల్ఓ తో పాటు పార్టీ నుంచి బిఎల్ఎ కూడా ప్రతి ఇంటికి వెళ్లాలని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండి పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేయాలని కోరారు. పార్టీ కార్యక్రమాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లాలని అన్నారు.

# రేరాకు సమాచార కమిషన్ షాక్ ...

## 14 రోజుల్లో సమాచారం ఇవ్వాల్సిందే !

ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (ఏపీ రేరా)లో సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం అమలు, రేరా నిబంధనల ఉల్లంఘనలపై తీసుకున్న చర్యలు, ఫిర్యాదులు, బాధితులకు మంజూరైన పరిహారాలు, తీర్పుల కాపీలు తదితర వివరాలను ఆర్టీఐ దరఖాస్తుదారు కాంద్రేగుల వెంకటరమణకు 14 రోజుల్లోగా అందజేయాలని రాష్ట్ర సమాచార కమిషనర్ వి.శరత్‌చంద్ర కళ్యాణ చక్రవర్తి ఆదేశించారు. సకాలంలో సమాచారం ఇవ్వకుండా పొంతనలేని సమాధానాలు ఇచ్చిన రేరా అధికారుల తీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్చువల్ విధానంలో మంగళవారం నిర్వహించిన ఆర్టీఐ అప్పీల్ నెం.9537/2024 విచారణలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ... ఆర్టీఐ చట్టం-2005 సెక్షన్ 4 (1) (బి), సిటిజన్ ఛార్టర్. ఆర్టీఐ చట్టం సెక్షన్ 5 (1), (2), సెక్షన్ 19 (1)లను అనుసరించి పీఐవో, ఏపీఐవో, అప్పీలేట్ అథారిటీ వివరాలు, రేరా నిబంధనలు ఉల్లంఘనలపై తీసుకున్న చర్యలు, నివేదికలు. ఫిర్యాదులు, బాధితులకు మంజూరు చేయించిన క్లెయిమ్‌లు, తీర్పులు, రేరా అవగాహన, ప్రచార కార్యక్రమాల నివేదికలు, ప్రగతి నివేదికలు, పెండింగ్‌లో ఉన్న ఆడిట్ అభ్యంతరాల కాపీలు,




ఆర్టీఐ చట్టం అమలుకు సంబంధించి మొత్తం 22 అంశాలపై సమాచారం కోరుతూ రేరా ప్రధాన కార్యాలయానికి ఆర్టీఐ చట్టం ఉద్యమకర్త కాంద్రేగుల వెంకటరమణ 2023 నవంబర్ 11న దరఖాస్తు చేశారు. అయితే ఆర్టీఐ సెక్షన్ 6 (1), 19 (1) దరఖాస్తులకు అధికారులు పూర్తి స్థాయిలో స్పందించ లేదు. దీంతో రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆర్టీఐ ఉద్యమకర్త, దరఖాస్తుదారు కాంద్రేగుల వెంకటరమణ ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో జరిగిన అప్పీలు విచారణ సందర్భంగా పారదర్శకత, జవాబుదారీతనం కోసం ఆర్టీఐ చట్టం, రేరా నిబంధనలు అమలులో రేరా అధికార యంత్రాంగం అలసత్వం చూపుతోందని, సమాచారం ఉద్దేశపూర్వకంగా ఇవ్వలేదని ... పారదర్శకత, అధికార దుర్వినియోగం నియంత్రణ కోసం కోరిన సమాచారాన్ని ఇప్పించాలని, అదేవిధంగా బాధ్యతారాహిత్యంగా వ్యవహించిన బాధ్యులకు జరిమానాలు విధించాలని కాంద్రేగుల వెంకటరమణ వాదనలు వినిపించారు. దీనికి రేరా అధికార యంత్రాంగం పరస్పర విరుద్ధమైన సమాధానాలు ఇవ్వడంతో సమాచార కమిషనర్ వి.శరత్‌చంద్ర కళ్యాణ చక్రవర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని 14 రోజుల్లోగా అందజేయాలని ఆదేశించారు.

# డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న...

## – 84వ ఇన్చార్జి మాదంశెట్టి నీలబాబు



84వ వార్డులో కేఎన్ఆర్ పేటలో జీవీఎంసీ 50 లక్షలు నిధులు మంజూరు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పిలా గోవింద సత్యనారాయణ పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ సిఫారసులతో మంజూరు అయిన నిధులతో కొత్తూరు నరసింహరావుపేటలో కాలువ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని 84వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాదంశెట్టి నీలబాబు తెలియజేశారు. కాలువ లేకపోవడం వల్ల కొత్తూరు నరసింహారావు పేట ప్రజలు ఇంటిలో వినియోగించే మీరు బయటికి వెళ్లే మార్గం లేక చాలా ఇబ్బందులు పడ్డారని పార్టీ నాయకులకు తెలియజేసిన పిదవ పరిశీలించి నిధులు మంజూరుకు సిఫార్సులు చేయడంతో ఆ ప్రాంత ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారని, మాజీ కార్పొరేటర్ మాదంశెట్టి చిన్న తల్లి సహకారం అందించారని ఈ సందర్భంగా ప్రజలు తెలియజేశారని నీలబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి సత్యనారాయణ చూచికొండ వెంకటరమణ తదితరు నాయకులు పాల్గొన్నారు.

# కొత్తూరు నర్సింగరావుపేట లో 500 నెంబర్ బస్సు హాల్ట్...

## 84 వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ చేబోలు దుర్గాప్రసాద్

జీవీఎంసీ విలీన గ్రామమైన పుత్తూరు నర్సింగరావుపేటలోని అనకాపల్లి నుండి విశాఖపట్నం వెళ్లే బస్సులను ఈ ప్రాంతంలో ఆపాలని 84 వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ చేబోలు దుర్గ ప్రసాద్ గ్రామ ప్రజలు మంగళవారం అనకాపల్లి ఆర్టీసీ కార్యాలయంలో డిపో మేనేజర్ కు అందజేయడం జరిగింది. దీనిపై డిపో మేనేజర్ స్పందించి ఈ విషయాన్ని ఉన్నంత అధికారులు దృష్టి తీసుకెళ్లి త్వరలోనే ఆ ప్రాంతంలో బస్సులు ఆగేవిధంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మాజీ మంత్రి వర్యులు శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ కి 84 వార్డ్ విలీన గ్రామం కొత్తూరు నరసింగరావు పేట గ్రామంలో 500 సిరీస్ బస్సెస్ ఆగటం లేదు అని , ఈ గ్రామం క్రింద విలీన గ్రామాలు రాజుపాలెం,ఏరుకువనిపాలెం,గొర్లవానిపాలెం, వల్లూరు ఉన్నాయి అని నిత్యం విద్యార్థులు,ఎంప్లాయిస్,కార్మికులు,వ్యాపారస్తులు ప్రయాణిస్తూన్నారని చేబోలు దుర్గాప్రసాద్ తెలియజేశారు. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ స్పందించి ఆర్టీసీ డిపో మేనేజర్ కి ఫోన్ ద్వారా చెప్పడం జరిగింది. శాసనసభ్యులు స్వయంగా



ఇచ్చిన లెటర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 84 వార్డ్ జనసేన ఇంచార్జ్ చేబోలు దుర్గాప్రసాద్,బల్లిన నాగేంద్రకుమార్,చంటి,లక్ష్మణ్,సాయి పాల్గొన్నారు.

## ప్రకాశ్ రాజ్‌ను బ్యాన్ చేయాలనుకున్నాం.. అప్పుడు అడుక్కుంటే వదిలేశాం
### : మళ్లీ తెరపైకి శివకృష్ణ సంచలన వ్యాఖ్యలు



విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ గత కొంతకాలంగా సోషల్ మీడియాలో చేస్తున్న రాజకీయ, సామాజిక వ్యాఖ్యలు తరచుగా చర్చనీయాంశమవుతున్నాయి. ముఖ్యంగా సనాతన ధర్మం, హిందూ మతంపై ఆయన చేస్తున్న పోస్టులు వివాదాలకు దారితీస్తున్నాయి. ఈ నేపథ్యంలో టాలీవుడ్ సీనియర్ నటుడు శివకృష్ణ గతంలో ప్రకాశ్ రాజ్‌ను ఉద్దేశించి చేసిన కొన్ని తీవ్రమైన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ అవుతున్నాయి. ఒక పాత ఇంటర్వ్యూలో శివకృష్ణ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతున్నాయంటూ నెటిజన్లు వాటిని షేర్ చేస్తున్నారు.ఆ ఇంటర్వ్యూలో శివకృష్ణ మాట్లాడుతూ.. గతంలో ప్రకాశ్ రాజ్ ఒక వర్గాన్ని ఉద్దేశించి చేసిన వివాదాస్పద వ్యాఖ్యల కారణంగా, తెలుగు సినీ పరిశ్రమ ఆయనపై నిషేధం విధించాలని నిర్ణయించిందని గుర్తుచేశారు. ఆ సమయంలో దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు సైతం 'అంతా చట్టబద్ధంగానే ఉంది, ముందుకు వెళ్లండి' అని చెప్పి ఆ నిర్ణయానికి మద్దతు తెలిపారని శివకృష్ణ వెల్లడించారు. నాగార్జున కూడా ఇండస్ట్రీ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరించలేదని పేర్కొన్నారు.అయితే, ఆ నిషేధం నిర్ణయం తర్వాత ప్రకాశ్ రాజ్ స్వయంగా తన ఇంటికి వచ్చి, 'నన్ను వదిలేయండి' అంటూ బతిమాలాడారని శివకృష్ణ ఆ ఇంటర్వ్యూలో సంచలన విషయం బయటపెట్టారు. "నాడు అంతలా దిగివచ్చి, తనను వదిలేయమని కోరిన వ్యక్తి, ఈరోజు హిందూ మతంపై ఇన్ని దారుణమైన వ్యాఖ్యలు చేస్తుంటే ఇండస్ట్రీ ఎందుకు మౌనంగా ఉంది?" అంటూ ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలను సినీ పరిశ్రమ ఉపేక్షించకూడదని, ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని శివకృష్ణ అభిప్రాయపడ్డారు. అవసరమైతే సినిమాల్లో అవకాశాలు తగ్గించడం వంటి కఠిన నిర్ణయాలు కూడా తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం ప్రకాశ్ రాజ్ సామాజిక అంశాలపై చురుకుగా స్పందిస్తున్న తరుణంలో శివకృష్ణ చేసిన ఈ పాత వ్యాఖ్యల వీడియో మరోసారి నెట్టింట చక్కర్లు కొడుతూ తీవ్ర చర్చకు దారితీస్తోంది.

## అందుకే నా అండాలు దాచుకున్నా: నటి కృతి సనన్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఒక కీలకమైన, స్ఫూర్తిదాయకమైన విషయాన్ని వెల్లడించారు. కెరీర్‌లో 'మిమి', 'క్రూ', 'బరేలీ కి బర్ఫీ' వంటి విజయవంతమైన చిత్రాలతో దూసుకుపోతున్న ఆమె.. పెళ్లి, పిల్లల విషయంలో మహిళలు ఎదుర్కొనే సామాజిక, వయసు సంబంధిత ఒత్తిడిని అధిగమించేందుకు తాను కొన్ని సంవత్సరాల క్రితమే తన అండాలను ఫ్రీజ్ (జుస్త్రస్త్ర ఖీతీవవఓఱఅస్త్ర) చేయించుకున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా తన జీవితాన్ని తనకు నచ్చినట్లుగా, ఎలాంటి టైమ్‌లైన్ ఒత్తిడి లేకుండా జీవించే స్వేచ్ఛను పొందానని ఆమె పేర్కొన్నారు.ఇటీవల 'హ్యూమన్స్ ఆఫ్ బాంబే' వ్యవస్థాపకురాలు కరిష్మా మెహతాతో జరిగిన ఒక ఇంటర్వ్యూలో కృతి ఈ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. మహిళలు ఎదుర్కొనే 'బయోలాజికల్ క్లాక్' సమస్య గురించి హోస్ట్ ప్రశ్నించగా, కృతి స్పందిస్తూ.. "నిజాయతీగా చెప్పాలంటే, నేను నా అండాలను ఫ్రీజ్ చేయించుకున్నాను. పెళ్లి ఇప్పుడే చేసుకోవాలి, పిల్లల్ని ఇప్పుడే కనాలి అనే ఒత్తిడికి నేను లోనవ్వాలని అనుకోలేదు. వివాహం అయినా, పిల్లలైనా సరే.. మనసులోంచి రావాలి కానీ, ఎవరో చెప్పారని, వయసు అయిపోతోందని కాదు" అని ఆమె స్పష్టం చేశారు. ఈ సదుపాయం అందరికీ అందుబాటులో ఉండకపోవచ్చని, కానీ తాను ఆ ఖర్చు భరించగలిగినందుకు అదృష్టవంతురాలినని ఆమె అన్నారు.

ఈ ప్రక్రియను ఎప్పుడు పూర్తి చేశారనే విషయాన్ని కూడా కృతి వివరించారు. జాతీయ అవార్డు సాధించిపెట్టిన 'మిమి' సినిమా కోసం ఆమె 15 కిలోల బరువు పెరగాల్సి వచ్చింది. ఆ సమయంలోనే తాను ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. "ఆ సినిమా కోసం బరువు పెరగడానికి నాకు రెండు నెలల సమయం దొరికింది. షూటింగ్ లేదు. అప్పుడే ఈ ప్రక్రియ గురించి ఒకరు నాకు సలహా ఇచ్చారు. ఇది మహిళలు తమకు తాము ఇచ్చుకునే ఉత్తమ బహుమతి అని చెప్పారు. పైగా 'మిమి' సినిమా సరోగసీ నేపథ్యంతో కూడుకున్నది కావడంతో, ఆ సమయంలో ఈ నిర్ణయం తీసుకోవడం సరైనదనిపించింది" అని కృతి గుర్తుచేసుకున్నారు.అయితే, ఎగ్ ఫ్రీజింగ్ ప్రక్రియ అంత సులభం కాదని, శారీరకంగా, మానసికంగా ఎంతో సవాలుతో కూడుకున్నదని ఆమె అంగీకరించారు. "ఆ సమయంలో హార్మోన్ల ప్రభావంతో ఎన్నో మూడ్ స్వింగ్స్ వస్తాయి. దాదాపు గర్భవతిగా ఉన్నట్లే అనిపిస్తుంది. కానీ ఆ ప్రక్రియ పూర్తి చేసినందుకు ఇప్పుడు సంతోషంగా ఉంది. నా తలపై ఒక గడియారం తిరుగుతోందన్న భావన ఇప్పుడు లేదు. ఇది నాకు ఒక 'సేఫ్టీ నెట్' లాంటిది. భవిష్యత్తులో నేను వాటిని ఉపయోగించకపోవచ్చు, కానీ నా చేతిలో ఒక అవకాశం ఉందనే ధైర్యం ఉంటుంది" అని కృతి వివరించారు. ఈ నిర్ణయం ద్వారా కెరీర్‌పైన, జీవితంపైన పూర్తి నియంత్రణ సాధించానని ఆమె అన్నారు.

## బ్యాక్ టు బ్యాక్ భారీ ప్రాజెక్టులు: 'జై హనుమాన్' తర్వాత 'ఛత్రపతి శివాజీ మహారాజ్'గా రిషబ్ శెట్టి!

కన్నడ స్టార్, జాతీయ అవార్డ్ విజేత రిషబ్ శెట్టి తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్స్ ఇచ్చాడు. 'కాంతార' సినిమాతో సంచలన విజయం అందుకున్న ఈ నటదర్శకుడు.. ఈ ఫ్రాంచైజీలో రాబోయే తదుపరి భాగం గురించి ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'కాంతార: చాప్టర్ 2' కోసం తన రచయితల బృందంతో కలిసి పని ప్రారంభించినట్లు ఆయన స్పష్టం చేశాడు.దర్శకత్వంపై తనకున్న అమితమైన ఇష్టాన్ని వివరిస్తూ.. "నేను ఖాళీగా కూర్చోలేను, నా డైరెక్షన్ వర్క్ నేను చేసుకోకపోతే నాకు మనశ్శాంతి ఉండదు. నా దర్శకత్వ బాధ్యతలు నాకు ఎంతో సంతోషాన్ని, ప్రశాంతతను ఇస్తాయి. ప్రస్తుతం నా రైటర్స్ టీమ్‌తో కలిసి 'కాంతార: చాప్టర్ 2' స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నాను" అని రిషబ్ శెట్టి వెల్లడించారు.

బ్యాక్ టు బ్యాక్ క్రేజీ ప్రాజెక్టులు

కేవలం 'కాంతార' మాత్రమే కాకుండా భవిష్యత్తులో తాను నటించబోయే రెండు క్రేజీ చిత్రాల గురించి కూడా రిషబ్ క్లారిటీ ఇచ్చారు. "నాకు బ్యాక్ టు బ్యాక్ రెండు పెద్ద సినిమాలు లైన్లో ఉన్నాయి. నేను ఒకేసారి రెండు సినిమాల షూటింగ్స్ చేయలేను. అందుకే మొదట ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రాబోయే 'జై హనుమాన్' సినిమా పూర్తి చేస్తాను. ఆ తర్వాతే చారిత్రాత్మక నేపథ్యం ఉన్న 'ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్' సినిమా సెట్స్‌పైకి వెళుతుంది. ఈ రెండు చిత్రాల కోసం నేను పూర్తిగా భిన్నమైన రూపాల్లో కనిపించాల్సి ఉంది" అని చెప్పాడు.


వివేక్ ఒబెరాయ్ ఎమోషనల్ పోస్ట్

రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అయితే 'ది ప్రైడ్ ఆఫ్ భారత్' సినిమాలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు పాత్రలో నటిస్తూ రిషబ్‌తో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్న బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా పెట్టిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.




"సినిమా అనేది ఒక అద్దం లాంటిది, కానీ రిషబ్ శెట్టి సినిమా ఒక సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే పోర్టల్ లాంటిది. మట్టి, నిప్పు, హద్దులు దాటిన నీ విజన్‌తో నువ్వు సినిమా రూల్స్‌నే మార్చేశావు బ్రదర్. ప్రతి పనిలోనూ రక్తాన్ని, చెమటను చిందించే మాస్టర్ క్రాఫ్ట్స్‌మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు. నీతో కలిసి త్వరలోనే ఒక ఎపిక్ వండర్‌ను స్క్రీన్‌పై క్రియేట్ చేయడానికి నేను ఎంతగానో ఎదురుచూస్తున్నాను" అంటూ వివేక్ ఒబెరాయ్ ప్రశంసల జల్లు కురిపించాడు.

## బీచ్ సన్‌సెట్‌కు మరింత గ్లామ్ జోడించిన అనన్య పాండే



బాలీవుడ్ యంగ్ సెన్సేషన్, జెన్-జీ ఐకాన్ అనన్య పాండే తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. సముద్ర తీరాన, సూర్యాస్తమయ సమయం గోల్డెన్ అవర్ లో ఆమె దిగిన కొన్ని స్టన్నింగ్ ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. గ్లామర్, ఎలిగాన్స్ కలబోసినట్లున్న ఈ సన్‌సెట్ లుక్‌లో అనన్య ఎనర్జీ మరియు స్టార్ క్వాలిటీ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఆ బ్యూటిఫుల్ లుక్ విశేషాలు మీకోసం. అదిరిపోయే అవుట్‌ఫిట్.. సమ్మర్ గ్లామర్: ఈ ఫొటోషూట్‌లో అనన్య పాండే స్టైలింగ్ నెక్స్ట్ లెవెల్‌లో ఉంది. ఆమె ఒక స్లీక్ బ్లాక్ బాడీసూట్‌ను ధరించి దానికి కాంబినేషన్‌గా బోల్డ్ ఆరెంజ్ అండ్ బ్లాక్ ప్యాటర్న్ ఉన్న మినీ ర్యాప్ స్కర్ట్‌ను మ్యాచ్ చేసింది. సముద్రపు గాలికి ఎగురుతున్న జుట్టు, ముఖంపై ఒక అందమైన చిరునవ్వు, ఒక చేతితో మెడను తాకుతూ ఆమె ఇచ్చిన కాన్ఫిడెంట్ పోజ్ యూత్‌ఫుల్ సమ్మర్ గ్లామర్‌ను పర్‌ఫెక్ట్‌గా ప్రతిబింబిస్తోంది. బ్యాక్‌డ్రాప్‌లో ఉన్న సముద్రం, సూర్యాస్తమయ కాంతులు ఆమె అందాన్ని మరింత పెంచేశాయి. స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2' నుండి క్రేజీ స్టార్ వరకు: 2019లో వచ్చిన 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2' సినిమాతో టైగర్ ష్రాఫ్ సరసన బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది అనన్య పాండే. ఫస్ట్ సినిమాతోనే తన నటనతో, క్యూట్ లుక్స్‌తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక ఆ తర్వాత పతి పత్ని ఔర్ వో, ఖాలీ పీలీ, నెట్‌ఫ్లిక్స్ హిట్ సిరీస్ 'కాల్ మీ బే' వంటి చిత్రాలతో వైవిధ్యమైన పాత్రలు పోషించి మెప్పించింది. ముఖ్యంగా 2023 లో వచ్చిన 'ఖో గయే హమ్ కహా' చిత్రంలో ఆమె నటనకు విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కాయి. సోషల్ మీడియా క్వీన్.. చేతినిండా ప్రాజెక్టులు: అనన్య పాండే కేవలం సినిమాలతోనే కాకుండా తన అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్, క్రేజీ డాన్స్ నంబర్లతో సోషల్ మీడియాలో మిలియన్ల కొద్దీ ఫాలోవర్లను సంపాదించుకుంది. కమర్షియల్ సినిమాలతో పాటు కంటెంట్ ఉన్న సినిమాలను కూడా బ్యాలెన్స్ చేస్తూ దూసుకుపోతోంది. ప్రస్తుతం ఆమె చేతిలో పలు క్రేజీ బాలీవుడ్ ప్రాజెక్టులు ఉన్నాయి. ఇక విజయ్ దేవరకొండ రాబోయే 'రౌడీ జనార్ధన' చిత్రంలో ఆమె ఒక స్పెషల్ సాంగ్ లో కనిపిస్తారని టాక్. ఫ్యాషన్ ఐకాన్‌గా అనన్య మార్క్: సముద్ర తీరాన అనన్య పాండే చేసిన ఈ సన్‌సెట్ హడావిడి నెటిజన్లకు ఫుల్ విజువల్ ట్రీట్ ఇచ్చిందని చెప్పొచ్చు. గ్లామరస్ అవుట్‌ఫిట్‌లోనూ ఎంతో కేర్‌ఫ్రీగా, రేడియంట్‌గా కనిపిస్తూ ఫ్యాషన్ ప్రియులకు సరికొత్త గోల్స్ సెట్ చేసింది. అటు సినిమాలతో, ఇటు ఇలాంటి స్టైలిష్ ఫొటోషూట్స్‌తో ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉండే అనన్య.. రాబోయే సినిమాలతో బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందో చూడాలి..

## 'టాక్సిక్' నుంచి తొలి పాట విడుదల




యశ్ హీరోగా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'టాక్సిక్' నుంచి 'తబాహి' పేరుతో తొలి వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సాంగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.పాటలో యశ్, కియారాల జోడీ, వారి మధ్య చిత్రీకరించిన సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. విజువల్స్ పరంగా పాట బాగుందని చెప్పచ్చు. ఈ పాట తెలుగు వెర్షన్‌కు ప్రముఖ గీత రచయిత రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు.

గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా వంటి భారీ తారాగణం నటిస్తోంది. రవి బస్రూర్, తనిష్క్ బాగ్చీ సంగీతం అందిస్తున్నారు. కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్లపై యశ్ స్వయంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

